


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం- ప్రజల కోసం

## నిజామాబాద్

ఆదివారం 12 మే 2024 పేజీలు 8


(ప్రజాజ్యోతి,నిజామాబాద్- నందిపేట్): పార్లమెంట్ ఎన్నికల సమరం శనివారం సాయంత్రానికి తుది అంకానికి చేరి ప్రచార పర్వం ముగిసింది. పోలింగ్ కు కేవలం ఒక్క రోజు మాత్రమే మిగిలి వుంది. గత రెండు నెలల నుండి గ్రామాలు, పట్టణాలను చుట్టేసిన ప్రధాన పార్టీల అభ్యర్థులు నేటి నుండి పోలింగ్ మేనేజ్మెంట్ ప్రణాళికకు సిద్దమైతున్నారు. ఇన్ని రోజులు కార్నర్ మీటింగ్ బహిరంగ సభలకు ప్రాధాన్యమిచ్చిన అభ్యర్థులు శనివారం నుండి ఓటర్లను డైరెక్ట్ గా ప్రసన్నం చేసుకునేందుకు, ఆస్త్రాలను ప్రయోగించబోతున్నారు. సోషల్ మీడియా వేదికగా ప్రచారాన్ని కొనసాగించడానికి పారీలు ఏర్పాట్లు చేసుకున్నాయి. మరోవైపు ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలుచేసేందుకు. అధికారులు సిద్ధంగా వున్నారు . వున్నా కొద్దిపాటి గంటల సమయాన్ని వృధా చేయకుండా కుల సంఘాల వారితో యువకులు, మహిళలు, ఉద్యోగస్తులు, పలు సంఘాల వారితో చర్చిస్తూ వారి ఓట్లపై అభ్యర్థులు దృష్టి పెట్టారు గెలిస్తే అన్ని విధాల సహకరిస్తామని అదేవిధంగా కమ్యూనిటీ భవనాలు నిర్మిస్తామని తదితర హామీలను గుప్పిస్తున్నారు.

మిగతా 2లో...




# మూగ బోయిన మైకుల మోత

- శనివారం సాయంత్రానికి ముగిసిన ప్రచార పర్వం
- ఓటర్లలో కనిపించని ఉత్సాహం - ఇక సోషల్ మీడియాలో ప్రచారహోరు

### 17 లక్షలకు ఆ పైగా ఓటర్లు

నిజామాబాద్ లోక్ సభ స్థానంలో 17 లక్షలకు పైగ ఓటర్లు ఉన్నారు. సుమారు 65 నుంచి 70 శాతం పోలింగ్ సమోదు అయితే సుమారు 10 నుంచి 11 లక్షల ఓట్లు పోలయ్యే అవకాశం వుంది. త్రిముఖ పోటీలో 5 నుంచి 6 లక్షల ఓట్లు పొందిన అభ్యర్థికి విజయం వరించే అవకాశాలు మెండుగా వున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువ శాతం పోలింగ్ నమోదయ్యే అవకాశముందని ప్రధాన పార్టీల అభ్యర్థులు భావించి అత్యధిక మంది ఓటర్లను తమవైపు తిప్పుకొనేందుకు విశ్వప్రయత్నాలు చేసరు. మండుటెండలను లెక్క చేయకుండా గ్రామాలలో ఉపాధి కూలిల వద్దకు వెళ్లి ప్రచారం చేసారు . గత అసెంబ్లీ ఎన్నికలలో పంచిన విధంగా పార్లమెంట్ ఎన్నికలలో ధన ప్రభావం ఉండకపోవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు . నిజామాబాద్ లోక్ సభ స్థానం పరిదిలోని ఏడు శాసనసభ నియోజకవర్గాలు 1 బోధన్ ( కాంగ్రెస్) 2 నిజామాబాద్ రురల్ (కాంగ్రెస్) 3 నిజామాబాద్ అర్బన్ (బిజెపి) 4 అర్మూర్ ( బిజెపి) 5 బల్కొండా ( టి ఆర్ ఎస్ ) 6 కోరుట్ల (టిఆర్ఎస్) 7 జగిత్యాల (టిఆర్ఎస్) లలో ఆయా పార్టీల ఎం ఎల్ ఏ లు, కాంటెస్టెడ్ ఎం ఎల్ ఏ అభ్యర్థులు తమ పార్టీ అభ్యర్థి కొరకు విస్తృత ప్రచారం చేసారు .

# ఎన్నికల వేళ.. మద్యం జోరు

**మే 1 నుంచి 9 వరకు రూ.87.26కోట్ల విక్రయాలు**

నిజామాబాద్ మే 11: ఎన్నికల వేళ జోరుగా మద్యం విక్రయాలు సాగుతున్నాయి. వేసవి అంటేనే మద్యం ప్రియులు లిక్కర్ కన్నా, చల్లని బీర్లను ఇష్టపడతారు. దీంతో కూల్, కూల్ బీర్లు దొరక్క మద్యం ప్రియులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. దుకాణదారులతో ఘర్షణకు దిగుతున్న సంఘటనలు చొటుచేసుకుంటున్నాయి. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మద్యం విక్రయాలు రోజు, రోజుకూ పెరుగుతున్నాయి. అందుకు మద్యం అమ్మకాల గణాంకాలను నిదర్శనంగా చెప్పవచ్చు. ఈ నెల 1వ తేదీ నుంచి 9వరకు ఉమ్మడి జిల్లాలో రూ. 87.26కోట్ల విక్రయాలు జరిగాయి. అంటే నిత్యం రోజుకు రూ. 9.69కోట్ల విక్రయాలు జరిగాయి. ప్రభుత్వం బీర్లను సరఫరా చేసి ఉంటే విక్రయాలు రెట్టింపు ఉండేవని వ్యాపారులు చెబుతున్నారు. కాగా ఈ నెల 13న ఎన్నికల నేపథ్యంలో 12, 13న రెండు రోజులు మద్యం దుకాణాలకు సెలవు ప్రకటించింది. దీంతో మద్యం ప్రియుల డిమాండ్ దృష్టా ఇప్పటికే మద్యాన్ని డిపోలనుంచి దుకాణాలకు పంపించినట్లు సమాచారం. ఇదిలా ఉంటే మద్యం దుకాణాదారులు ప్రభుత్వ సెలవులు ప్రకటించినప్పుడు తాము నష్టపోతున్నామని, సెలవురోజుల్లో లైసెన్స్ వెనక్కు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.



# దేశద్రోహుల పార్టీ కాంగ్రెస్ ను బొందపెట్టాలి : అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మే 12:**
మాట్లాడుతు,మన రేటేంతన్న ముఖ్యమంత్రి ఈ మధ్య గాడిద గుడ్డు పెట్టుకొని తిరుగుతుండని,మొన్న మన ఇందూర్ కి వచ్చినప్పుడు రేవంత్ పక్కన జీవన్ రెడ్డి కూడా గుడ్డు పట్టుకొని ఉండటం సిగ్గుచేటని,రేవంత్ అంటే కొత్త బిచ్చగాడు, అయన మతిపోయి ఉన్నాడు 40 ఏళ్ల అనుభవం ఉన్న జీవన్ రెడ్డికి అయినా బుద్ది ఉండాలని,నిజామాబాదు స్మార్ట్ సిటీ అని దొంగ హామీలు ఇస్తున్నారని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక డివిజన్ల వారిగా అభివృద్ధి పనులను అడ్డుకుందే కాంగ్రెస్ అని, స్మార్ట్ సిటీ కాదు కాంగ్రెస్ గెలిస్తే జీరో సిటీగా మారుతుందని అన్నారు,ఓటుకు నోటు దొంగ రేవంత్ కేంద్రం తెలంగాణకు ఏమి ఇచ్చిందో చెప్పడానికి చర్చకు నేను సిద్ధం నువ్వు సిద్ధమా%ొ%? అని సవాల్ చేసారు, కేంద్రం నుండి తెలంగాణ అభివృద్ధికి వచ్చినవి 8,62,488 కోట్లు అని సిగ్గు లేక రాహుల్, రేవంత్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, దేశద్రోహులకు మద్దతు పలికే ఈ ఇటలీ కాంగ్రెస్, దేశాన్ని విచ్చిన్నం చేయాలనీ చూస్తుందని,మన రేటంతన్న, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందే తెలంగాణను దోచుకోవడానికి, ముందే అంచనా వేసుకున్నాడని,ఒక సంవత్సరం నోరు కట్టుకుంటే 40 వేల కోట్లతో రుణమాఫీ చేస్తా అంటుండు ఇది మన ఓటుకు నోటు దొంగ సంగతి అని,7వేల కోట్ల రూపాయలలో కొడంగల్, నల్గొండకు వేల కోట్లు పంపి మిగిలినవి ఇటలీ కాంగ్రెస్ నాయకులకు ఢిల్లీకి, తెలంగాణ సొమ్మును దోచి పెడుతున్నారని, మన ఓటుకు నోటు దొంగ త్వరలో జైలుకు పోవడం ఖాయం అని,తెలంగాణలో ఎక్కడికి పోతే అక్కడ అభ్యర్థిని మంత్రిని చేస్తా అంటున్నాడని,అరే రేవంత్ భాయ్ ని కుర్చీకే గ్యారంటీ లేదు, ఇంకా కేంద్రంలో రాహుల్ వచ్చేది లేదు పీకేది లేదు అని ఏద్దేవా చేసారు, ఈ నేల 12న తన పుట్టినరోజు ఉన్నందున నా కార్యకర్తలకు, అభిమానులకు, ఇందూర్ ప్రజలందరిని 13న జరిగే పోలింగ్ లో 100% జరిగేలా చుస్తే అదే తనకు ఇచ్చే పెద్ద బహుమతిగా భావిస్తానని నాయకులను, కార్యకర్తలను, అభిమానులను కోరారు ఇందూర్ ప్రజలందరు కూడా 13న ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలోబీజేపీ ఇందూరు అర్బన్ అసెంబ్లీ కన్వీనర్ పంచ రెడ్డి లింగం,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రావంతి రెడ్డి, కార్పొరేటర్స్ పంచారెడ్డి ప్రవళిక, సాయి వర్ధన్, మెట్టు విజయ్,బీజేపీ నాయకులు, ఆకుల శ్రీనివాస్,పంచారెడ్డి శ్రీధర్, ఆనంద్, పవన్ ముందడ, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# మూగ బోయిన...(మొదటిపేజీ తరువాయి)

**నేతలకూ ప్రతిష్టాత్మకమే**
గెలిచినా ఎం ఎల్ ఏ లు తమ నియోజక వర్గం పరిధిలో తమకు వచ్చిన మెజారిటీ కంటే ఎక్కువ మెజారిటీ తమ పార్టీ అభ్యర్థికి రావాలని రాత్రంబవళ్ళు కృషి చేస్తే వారికి దీటుగా కాంటెస్టెడ్ ఎం ఎల్ ఏ అభ్యర్థులు తమకు ఎక్కడ మైనస్ అయిందో దానిని భర్తీ చేసుకొంటూ పార్లమెంట్ ఎన్నికలను ప్రతిష్ఠమకంగా తీసుకోని తమ పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేస్తున్నారు.
ఎక్కడా తమ పార్టీ కార్యకర్తలు మిగతా వారికి తగ్గకుండా ఉండేలా చూసుకుంటూ పోలింగ్ ముగిసే సమయం వరకు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. మరో పక్క పోలీసు యంత్రాంగం తనిఖీ బృందాలు అప్రమత్తమయ్యాయి. ప్రచారం గడువు ముగిసిన తర్వాత పార్టీల కార్యక్రమాలపై నిఘా ఉంచాయి. ఓటర్లను ప్రలోభపెట్టే కార్యక్రమాలకు తెరలేపకుండా చూసేలా నిఘాను కొనసాగిస్తున్నరు.

**జిల్లాను చుట్టేసిన నేతలు..**
ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయా పార్టీల అభ్యర్థుల తరపున పెద్ద నేతలు జిల్లాలో పర్యటించారు. బి జె పి అభ్యర్థి ధర్మపురి అర్వింద్ తరపున ఆ పార్టీ అగ్రనేత అమిత్ షా. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ డాక్టర్ లక్ష్మణ్, మాజీ గవర్నర్ తమిళిపై తదితరులు పర్యటించారు. ఆ పార్టీ ఎమ్మెల్యేలు రాకేశ్రరెడ్డి. దన్పాల్ సూర్యనారాయణ తమ నియోజకవర్గాల్లో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి తాటిపర్తి జీవన్ తరపున ముఖ్యమంత్రి రేవంత్ రేడ్డి నియోజకవర్గానికి మూడుసార్లు వచ్చారు. నిజామాబాద్ జిల్లాలో ఏప్రిల్ 22న బహిరంగ సభ, మే 8న రోడ్ షాల్లో పాల్గొన్నారు. ఆ పార్టీ ఎమ్మెల్యేలు, సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డిలు తమ నియోజకవర్గాలతో పాటు ఇతర ప్రాంతాల్లో ప్రచారంలో భాగమయ్యారు. ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్ , రాష్ట్ర స్థాయి కార్పొరేష చైర్మన్ లు అయినా తాహెర్ బిన్ హందాన్ , మనలా మోహన్ రెడ్డి, ఇరవత్రి అనిల్ (మాజీఎంఎల్ఏ) మాజీ మంరి మండవ వెంకటేశ్వర రావు, మాజీ ఎం ఎల్ సి అరికెల నర్సారెడ్డి, మాజీ ఎంఎల్సి ఆకుల లలిత , వినయ్ రెడ్డి, సునీల్ రెడ్డి తదితరులు విస్తృతంగా ప్రచారాలు చేపట్టారు . టి ఆర్ ఎస్ (బిఆర్ఎస్) అభ్యర్థి జాజిరెడ్డి గోవర్ధన్ తరపున కేసీఆర్ జగిత్యాల. నిజామాబాద్లో కార్నర్ మీటింగ్లు నిర్వహించారు ఆ పార్టీ ఎంఎల్ఏ మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఇతర ఎం ఎల్ఏలు జిల్లా అధ్యక్షుడు ఆశన్న జీవన్ రెడ్డి ప్రచారం చేశారు.

**ఓటర్లలో కనిపించని ఉత్సాహం**
ఎండ తీవ్రతతో. పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఓటర్లలో పెద్దగా ఉత్సాహం కనిపించడం లేదు. ఇటీవల రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. అప్పట్లో ప్రజలలో ఎన్నికలపై అమితమైన ఆసక్తి కనిపించింది.ఓటర్లు కూడా . ఉత్సాహంగా పాల్గొన్నారు. ఓటర్లలో ఉత్సాహం కరువైంది.

**11 గుర్తింపు కార్డుల్లో ఏదైనా చూపి ఓటేయవచ్చు**
భారత ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఓటరు జాబితాలో పేరు ఉన్నవారు ఓటు వేసే అధికారం ఉన్నప్పటికీ, ఆ పేరు గల వ్యక్తి తానేనని నిరూపించుకోవాల్సి ఉంటుంది. అందుకోసం ఎన్నికల -సంఘం లో ఓటు నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఓటరు గుర్తింపు కార్డును అందజేస్తుంది... ఆ గుర్తింపు కార్డుతో ఓటు వేయాలి. కానీ ఓటరు గుర్తింపు కార్డు సమయానికి దొరకని యెడల ఓటు వేసే అవకాశం మిస్ కావద్దనే ఉద్దేశ్యం తో దానికి ప్రత్యామ్నాయంగా 10 రకాల గుర్తింపు కార్డులు చూపి ఓటు వేసే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించింది .1. పాస్పోర్టు 2. డ్రైవింగ్ లైసెన్ 3 ఆధార్ కార్డు 4 బ్యాంక్ పాస్ బుక్ 5 లేబర్ మినిస్ట్రీ యొక్క ఇన్సురెన్స్ కార్డు 6 పాన్ కార్డు 7 ఉపాధి హామీ గుర్తింపు కార్డు 8 ఫోటో వున్నా పెన్షన్ కార్డు 9 కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల గుర్తింపు కార్డు 10 ఎం పి / ఎం ఎల్ ఏ గుర్తింపు కార్డు వీటిలో ఏదైనా ఒక్కటి తీసుక వెళ్లి ప్రలోభాలకు లొంగ కుండా ఓటు హక్కు వినియోగించుకోవచ్చు.

**3 వేల పై బలగాల తో భద్రత**
ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా నిజామాబాద్ జిల్లా పరిధిలో 3 వేల బలగాలతో అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ తెలిపారు. శనివారం ఆయన కలెక్టరేట్ లో మీడియాతో మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద సాయుధ బలగాలను మోహరిస్తామన్నారు. 7 కంపెనీల కేంద్ర బలగాలు, ఐదు కంపెనీల టీఎస్ఎస్పీ బలగాలు భద్రతా విధుల్లో పాల్గొంటున్నాయని వివరించారు.

**144 సెక్షన్ విధింపు**
శనివారం సాయంత్రం 6 గంటల నుండి 14.05.2024 ఉదయం 6 వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుంది ఇట్టి సమయంలో 5 గురు అంత కంటే ఎక్కువగా వ్యక్తులు గుమిగూడి ఉండరాదు.ఇతర నియోజకవర్గాలకి చెందిన వ్యక్తులు ఉండకూడదు వైన్ షాప్స్ కళ్ళు దుకాణాలు మూసి ఉంటాయి. పోలింగ్ స్టేషన్(పోలింగ్ బూత్) లోనికి మొబైల్ ఫోన్లు, వాటర్ బాటిల్ లకి అనుమతి లేదు కావున నిబంధనలు అతిక్రమించినచో చట్ట ప్రకారం క్రిమినల్ కేసు లు నమోదు చేయబడతాయి అని ఎన్నికల అధికారులు ప్రకటించారు.

## ఓటును ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా వినియోగించుకోవాలి : బోధన్ ఎసిపి



రెంజల్ ప్రజా జ్యోతి మే 11 : ఓటు కలిగిన ప్రతి ఒక్కరు తప్పకుండా స్వేచ్ఛగా వినియోగించుకోవాలని బోధన్ ఎసిపి శ్రీనివాస్ అన్నారు. శనివారం రెంజల్ మండలంలోని నీలా గ్రామంలో ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఎస్సై ఈ సాయన్న ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటును వినియోగించుకొని, దేశ రాజకీయ భవిష్యత్తును మార్చేందుకు ఒక ఆయుధంలా పనిచేస్తుందని దీనిని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మరియు సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మి ఘర్షణలకు పాల్పడకుండా ఉండాలని ఏసీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి ఎఫ్, బలగాల బృందం, పోలీసులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## విస్తృత ప్రచారం నిర్వహించిన మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ యువసేన



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మే 12:**
మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ యువ సేన ఆధ్వర్యంలో శనివారం 200 మంది యువకులు నగరం లోని పలు ప్రాంతాలలో నిజామాబాదు లోకసభ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి టీ. జీవన్ రెడ్డి ని గెలిపించాలని ఆయనను గెలిపిస్తే జిల్లా మరింత అభివృద్ధి చేందుత దని యువకులు ఇంటిటా ప్రచారం చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాల లో నాలుగు పథకాలు అమలు చేస్తుందని కావున కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీ తో గెలిపించాలని యువకులు ప్రచారం చేశారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు




రుద్రూర్, మే 11 (ప్రజా జ్యోతి) : రుద్రూర్ మండలంలోని రాణంపల్లి గ్రామంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇందూరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శనివారం రాణంపల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్, బీజెపిపార్టీల నుండి భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, గ్రామ అధ్యక్షుడు చంటి, కొండలవాడి శంకర్, గంగారం పటేల్, దొడ్ల శంకర్, భూమయ్య, హైదర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు కాంగ్రెస్ నాయకుల ప్రచారం



రెంజల్ ప్రజా జ్యోతి మే 11 : నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డిని గెలిపించాలంటూ రెంజల్ మండలం లోని ఆయా గ్రామాలలో శనివారం గడపగడపకు కాంగ్రెస్ నాయకులు ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థిని జీవన్ రెడ్డిని వారి మెజార్టీతో గెలిపించాలని హస్తం గుర్తుకే ఓటు వేయాలంటూ ఓటర్లకు తెలిపారు. అంబేద్కర్ నగర్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ మాజీ జెడ్పీటిసి నాగ భూషణ్ రెడ్డి, బాగేపల్లి లో కిషన్ సెల్ మండల అధ్యక్షుడు సురేందర్ గౌడ్, సాతాపూర్ లో బీసీ సెల్ అధ్యక్షులు లచ్చువార్ నితిన్, దూపల్లి లో సిహెచ్ రాములు, నీలా లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగా కృష్ణ, కందకుర్తిలో గయాసుద్దీన్, దండి గుట్టలో ధనుంజయ్, ఆ కార్యక్రమాలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రచారం

**మాక్లూర్,ప్రజాజ్యోతి,మే 11**



పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మాక్లూర్ మండలంలోని వల్లాభాపుర్,చిక్లీ గ్రామలలో శనివారం కాంగ్రెస్ నాయకులు నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి టీ.జీవన్ రెడ్డి కు మద్దతుగా జోరుగా ప్రచారం నిర్వహించారు.ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వారికి వివరిస్తూ కరపత్రాలను అందజేశారు.ఈ ఎన్నికల్లో చేతు గుర్తుకు ఓటు వేసి నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ విండో చైర్మెన్ దయాకర్ రావు,బామని మోహన్,శిలరి సుధాకర్,రాజేశ్వర్ రావు,గంగాధర్,మాజీ ఎంపీటీసీ బోజన్న, అశోక్,కాశీరాం,ర్యాపని చిన్న గంగన్న,బుచ్చన్న, ప్రభాకర్, పెంద్యాల అరుణ్,కంఠం రమేష్,షేక్ షబ్బీర్,నరేందర్,పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా బిఆర్ఎస్ పార్టీ ప్రచారం

**మాక్లూర్,ప్రజాజ్యోతి,మే 11**

పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మాక్లూర్ మండలంలోని చిక్లీ గ్రామంలో శనివారం బిఆర్ఎస్ నాయకులు నిజామాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ కు మద్దతుగా జోరుగా ప్రచారం నిర్వహించారు.ఉపాధి హామీ పథకం పనుల వద్దకు వెళ్ళి బిఆర్ఎస్ పార్టీ గతంలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వారికి వివరిస్తూ కరపత్రాలను అందజేశారు.ఈ ఎన్నికల్లో కార్ గుర్తుకు ఓటు వేసి నిజామాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ కు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో కారం నవీన్, కొంపల్లి సాయి కుమార్ గౌడ్,దిమేరి శ్రీకాంత్,షేర్ ఖాన్,పంగెర రాజన్న,పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి మత రాజ్య స్థాపనను అడ్డుకుందాం

**లౌకిక ప్రజాస్వామిక విలువలను కాపాడుకుందాం**

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర నాయకులు పి. రామకృష్ణ పిలుపు**



**సిరికొండ, మే 11 (ప్రజా జ్యోతి)** లౌకిక, ప్రజాస్వామిక విలువలను తుంగలో తొక్కి మత రాజ్య స్థాపనకు ప్రయత్నిస్తున్న మతోన్మాద ఫాసిస్టు బీజేపీ ని ఓడించి,మత రాజ్య స్థాపనను అడ్డుకుందాం అని సీపీఐ ( ఎం.ఎల్.) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి. రామకృష్ణ పిలుపునిచ్చారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా శనివారం సిరికొండ మండల కేంద్రంలో జరిగిన ఎన్డీఏ కూటమికీ వ్యతిరేకంగా ఇండియా కూటమికీ మద్దత్తుగా "షాప్ టు షాప్" కరపత్రాలు పంపిణీ చేస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....బీజేపీ పదేళ్ల పాలనలో కార్పొరేట్ వర్గాలకు దేశవనరులను కట్టబెట్టారని అన్నారు. నిరుద్యోగం గురించి పట్టించుకోలేదన్నారు.రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేస్తూ రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటూ ప్రతిపక్ష,ప్రాంతీయ పార్టీలను విచ్చినం చేసి ఏక పార్టీ పాలనకు, అధ్యక్ష తరహా పాలనకు బాటలువేస్తున్నదని దుయ్యబట్టారు. రిజర్వేషన్లు,రాజ్యాంగ విలువలను కాపాడుకోవడానికి ఇండియా కూటమిని బలపరచాలని కోరారు. సిపిఐఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి ఆర్. రమేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టాగా డివిజన్ నాయకులు ఆర్. దామోదర్, జి. సాయిరెడ్డి, మండల నాయకులు ఎమ్. లింబాద్రి, బి. కిషోర్,ఎండి అనిస్, ఎస్. కిషోర్, గ్యామ. గంగారాం, జె.బాల్ రెడ్డి, ఎండి. అనిస్, ఎన్. మనోజ్, ఎల్. నరేష్, ఎస్. గంగమల్లు, ఆటో. రవి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి

## ఆర్మూర్ నియోజకవర్గ ఇంఛార్జి వినయ్ కుమార్ రెడ్డి

**మాక్లూర్,ప్రజాజ్యోతి,మే 11**



వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్థి జీవన్ రెడ్డిని భారీ మెజార్టితో గెలిపించాలని ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మాక్లూర్ మండలంలోని ముల్లంగి,బొంకన్ పల్లి,గొట్టుముక్కల, గంగారమంద, రాంపూర్, దార్మోర గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేయడం జరిగింది.ఈ సందర్భంగా వినయ్ రెడ్డీ మాట్లాడుతూ 45 సంవ త్సరలుగా ప్రజాక్షేత్రంలో ప్రజా సమస్యల గురించి పోరాడుతూ ఎంతో అవగాహన కలిగిన వ్యక్తి జీవన్ రెడ్డి అని,ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకగ జీవన్ రెడ్డి నిలుస్తారని ఆయన గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ప్రస్తుతం ఎంపిగా ఉన్న ధర్మపురి అరవింద్ సొంత పార్టీ కార్యకర్తలను పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం సామాన్యుల నడ్డి విరిచిందని, ఇలాంటి ప్రభుత్వాలకు పార్లమెంట్ ఎన్నికల్లో స్వస్తి పలకాలని కోరారు.అలాగే రైతులకు ఆగస్టు నెలలో ఏకకాలంలో 2 లక్షల ఋణ మాఫీ చేస్తుందని చెప్పారు.అలాగే కాంగ్రెస్ పార్టీ గెలిచిన 100 రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 30 వేల ఉద్యోగాలు భర్తీ చేశారన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవి ప్రకాష్,మాజీ జడ్పీటీసీ గోపాల్ నగేష్,దయాకర్ రావు,విండో చైర్మెన్ బూరోల్ల అశోక్,రాజన్న,ప్రమోద్ రావు,సంపత్,రాము,ప్రవీణ్,మాజీ సర్పంచ్ ప్రవీణ్,భారత్,విఠల్,సంజీవ్,మోహన్, నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# పలువురు బిజెపిలో చేరిక



**సిరికొండ, మే 11 (ప్రజా జ్యోతి)**

మండలంలోని చిన్న వాల్గోట్ గ్రామానికి చెందిన పలువురు నాయకులు నిజామాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు దినేష్ కులచారి సమక్షంలో బిజెపిలో చేరారు. ముందుగా వారికి భారతీయ జనతా పార్టీ కండువా కప్పి దినేష్ కులచారి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... చిన్న వాల్గోట్ మాజీ ఉపసర్పంచ్ అవుసుల బాబు ప్రసాద్ గత 20 సంవత్సరాలుగా రాజకీయంలో పలు క్రియాశీలక పాత్రలు పోషించారని అదేవిధంగా నరసింహారెడ్డి రొండ్ల గత 40 సంవత్సరాలుగా ఏ రాజకీయ పార్టీలో వెళ్లకుండా ఉన్నారని, ప్రస్తుతం మోడీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితుడి బిజెపిలో చేరినట్లు తెలిపారు. ఎన్నికలలో రూరల్ ఎంపీ అభ్యర్థిగా ధర్మపురి అరవింద్ ను భారీ మెజారిటీతో గెలిపిస్తామని వారన్నారు కార్యక్రమంలో బాడాల ప్రవీణ్, రొండ్ల భూమారెడ్డి, బాడాల రాజు, బాడాల ప్రేమ్ కుమార్, ప్యాట్ల నవీన్, రంజిత్ రెడ్డి, తన్వేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

**బోధన్ కాంగ్రెస్ పార్టీ మహిళ మండల అధ్యక్షురాలు రాధిక రెడ్డి**



**బోధన్ మే 11 (ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డిని భారీ మెజార్టీ తో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు రాధికా రెడ్డి ప్రచారం నిర్వహించారు బోధన్ మండలం పెగడపల్లి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి జీవన్ రెడ్డిని గెలిపించాలని కోరారు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని దేశంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మరిన్ని సంక్షేమ పథకాల అమలు అవుతాయని అందుకోసం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి జీవన్ రెడ్డికి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మద్ది సుదర్శన్. నాగరాజు పూత రెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రలోభాలకు లొంగకుండా ప్రజలకు సేవ చేసే నాయకున్ని ఎన్నుకోవాలి

**బిఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్**

**బోధన్ మే 11 (ప్రజా జ్యోతి)**



వివిధ పార్టీలు కల్పిస్తున్న ప్రలోభా లకు లొంగకుండా ప్రజలకు సేవ చేసిన నాయకుడిని ఎన్నుకోవాలని బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు సాలూరు మండల కేంద్రంలో శనివారం చివరి రోజు ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజలకు సేవ చేశారని ఇప్పుడు ఎంపీ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానని నాకు ఎంపీగా అవకాశం ఇస్తే ప్రజలకు సేవ చేస్తానని అన్నారు వివిధ పార్టీల ప్రలోభాలకు లొంగకుండా పనిచేసే నాయకుని ఎన్నుకోవాలని సూచించారు సీనియర్ రాజకీయ నాయకుడిగా జిల్లాపై పూర్తి పట్టు ఉందని ఎటువంటి సమస్యలైనా పరిష్కరించే సామర్థ్యం తనకు ఉందని కావున నాకు ఎంపీగా అవకాశం ఇస్తే ప్రజలకు సేవ చేస్తానన్నారు బిజెపి కాంగ్రెస్ పార్టీలు రెండు ఒకటేనని పరోక్షంగా ఒకరికొకరు సహాయం చేసుకుంటున్నానని ఆరోపించారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ దాసన్న గారి విఠల్రావు మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్ బోధన్ మాజీ ఎమ్మెల్యే సతీమణి ఆయేషా ఫాతిమా నాయకులు గంగారెడ్డి మండల అధ్యక్షుడు నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యాకార్త కుటుంబంని పరామర్శించిన రూరల్ ఎంల్ఏ భూపతి రెడ్డి

**మోపాల్ ప్రజాజ్యోతి మే 11**



మోపాల్ మండలంలోని తానాకుర్థి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వేల్పూరు కిషన్ కుమారుడు ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. వారి కుటుంబాన్ని శనివారం రోజున రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి మరియు మాజీ విండో చైర్మన్ సూర్య రెడ్డితో కలిసి పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా భూపతిరెడ్డి మాట్లాడుతూ వారి కుటుంబానికి అండగా ఉంటామని ఏ అవసరం వచ్చిన తనను సంప్రదించాలని వారికి తెలియపరచాడు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముప్పగంగారెడ్డి మరియు తనకుర్థి మాజీ సర్పంచ్ కూచన్పల్లి జలంధర్ రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## కాంగ్రెస్- బిజెపి మాయమాటలకు నమ్మి మోసపోవద్దు

**టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్**

**రెంజల్ ప్రజా జ్యోతి మే 11:**



రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ - బిజెపి చెప్పే మాయ మాటల, తప్పుడు గ్యారెంటీలను నమ్మి ప్రజలు మోసపోవద్దని నిజామాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి బాజీరెడ్డి గోవర్ధన్ అన్నారు. శనివారం రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ఇటు రాష్ట్రంలో అటు కేంద్రంలో రెండు ప్రభుత్వాలు తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలకు మాయమాటలు చెప్పి, అధికారంలోకి వచ్చి ప్రజలను తప్పుదోవ పట్టిస్తు, రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నారని ఆయన అన్నారు. బిజెపి కాంగ్రెస్ నిజామాబాద్ పార్లమెంట్లు ఎన్నికల్లో ఒకే తాటిపై ఉండి ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ ఓట్లను వేయించుకోవాలని చూస్తున్నారని, ఆ రెండు పార్టీల మాటలను నమ్మి ఓటర్లు మోసపోకుండా ఉండి, బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. రాష్ట్రంలో సెక్యులర్ పార్టీ అంటే కేవలం టిఆర్ఎస్ పార్టీ, అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావుదేనని అన్నారు. పార్లమెంట్ పరిధిలోని ప్రతి ఒక్క హిందూ, ముస్లిం, క్రైస్తవ ఓటర్ మహాశయులు ఆ రెండు పార్టీల యొక్క వైఖరిని గమనించాలని అన్నారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు భూమారెడ్డి, జడ్పీ చైర్మన్ దాదన్న గారి విట్టల్ రావు, మాజీ సర్పంచ్ లు ఎకర్ పాషా, రాజు, నాయకులు వీజీ గౌడ్, గంగారెడ్డి, కదిరి పటేల్, రఫిక్, రాఘవేందర్, గోపాల్ రెడ్డి, ఎంపీటీసీలు అసద్ బేగ్, హైమద్, రాజు, మాజీ ఉపసర్పంచ్ ఫిరోజ్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ప్రతిఒక్కరూ యోగ లేదా తైక్వాండో అలవర్చుకోవాలి

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మే 11:**



నగరంలోని వినాయక్ నగర్ లో గల బస్వా గార్డెన్ లో జేసీఐ ఇందూర్, తైక్వాండో అసోసియేషన్ నిజామాబాద్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత యోగ, తైక్వాండో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆరోగ్య రక్ష యజమాని, ప్రముఖ యోగ శిక్షకురాలు ఐశ్వర్య హాజరై విద్యార్థులకు యోగ శిక్షణ ఇచ్చారు. ఆరోగ్యం పై పలు సూచనలు చేశారు. అనంతరం జేసీఐ ఇందూర్ అధ్యక్షుడు టైక్వాండో జిల్లా ప్రధాన కార్యదర్శి మనోజ్ మాట్లాడుతూ ప్రతీఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే నిత్య జీవితంలో యోగ, తైక్వాండో శిక్షణ ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమం లో బంధన్ బ్యాంకు మేనేజర్ ప్రవీణ్ జేసీఐ ప్రతినిధులు జైపాల్, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చివరి రోజు విస్తృత ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

**నిజామాబాద్ అర్బన్ ప్రజా జ్యోతి మే 11:**



నిజామాబాద్ నగరంలోని 22 వ డివిజన్ పరిధిలోని మైనారిటీ కాలనీలో అధ్యక్షులు ఆరిఫ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహిం చారు ఈ కార్యక్రమంలో సాదిక్, హైమద్, గౌస్ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీని ఓడించండి - దేశాన్ని రక్షించండి

**దిఎం.సుధాకర్, నగర కార్యదర్శి, సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్**




**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మే 11:**

ప్రజా వ్యతిరేక బీజేపీనీ ఓడించాలని పిలుపునిస్తూ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నగర కమిటీ ఆధ్వర్యంలో ఎన్.ఆర్ భవన్, కోటగల్లిలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ నగర కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ దేశాన్ని రక్షించాలంటే బీజేపీని ఓడించాలన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం పదేళ్లుగా దేశ ప్రజలను నిలువు దోపిడీ చేసిందన్నారు. వివిధ ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్లకు అమ్మేసిందన్నారు. వివిధ రాష్ట్రాలు, దేశ ప్రజలు డిమాండ్ చేస్తున్నా కులగణన చేపట్టలేదన్నారు. నల్లధనం వెనక్కి తీసుకొస్తానని, అవినీతిని రూపుమాపుతామని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు తెస్తామని హామీలిచ్చిన నరేంద్ర మోడీ, ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. వాటి గురించి మాట్లాడకుండా దేవుడు, మతం పేరుతో ప్రజల్ని రెచ్చగొట్టడం సిగ్గుచేటన్నారు. బీజేపీ చట్టబద్ధంగా అవినీతిని ప్రోత్సహిస్తూ, ఎలక్ట్రోరల్ బాండ్ల పేరుతో వేలకోట్ల ముడుపులను సమకూర్చుకున్నదని ఆరోపించారు. బీజేపీ, ఆరెస్సెస్ శక్తులు మళ్లీ మూడవసారి ఎన్నికల్లో గెలిస్తే దేశంలో ఇక కనీస ప్రజాస్వామ్యం, హక్కులు లేకుండా పోతాయన్నారు. మతాల ఎజెండా చుట్టే పాలనసాగి, ప్రజల అవసరాలు కనుమరుగు అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే నగరంలోని వివిధ కాలనీల్లో బీజేపీని ఓడించాలని ప్రచారం చేశామన్నారు. ప్రజావ్యతిరేక బీజేపీ ఆరెస్సెస్ ఎన్డీఏ శక్తులను ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ప్రెస్ మీట్ లో పీఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే.సంధ్యారాణి, పీడీఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే.గణేష్, ఐఎఫ్టియు జిల్లా నాయకులు విటల్, రమేష్ నాయకులు లలిత, అమూల్య తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ పడాల రాములు స్ఫూర్తితో పోరాడుదాం

**దేశంలో నేడు జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజా వ్యతిరేక ఫాసిస్టు, మతోన్మాద బీజేపీని ఓడించాలి**

**బోధన్ మే 11( ప్రజా జ్యోతి)**

కామ్రేడ్ పడాల రాములు పోరాటస్ఫూర్తితో మనం నేడు దేశంలో ప్రస్తుత బీ జే పీ పార్టీ ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలని సీ పీ ఐ (ఎం-ఎల్ ) మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి. మల్లేష్, పిలుపునిచ్చారు. బోధన్ పట్టణంలోని పాన్ గల్లి లో కామ్రేడ్ పడాల రాములు 22వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సీ పీ ఐ (ఎం-ఎల్ ) మాస్ లైన్ ప్రజాపంథా బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి. మల్లేష్ మాట్లాడుతూ కామ్రేడ్ పడాల రాములు వ్యవసాయ కార్మికుల కూలీ రేట్ల పెంపుదలకై మరియు రైతాంగ సమస్యల పరిష్కారం కై పార్టీ పిలుపులో భాగంగా నిజాం సాగర్ నీళ్లకై, ఎన్ఎస్ఎఫ్ భూ పోరాటంలో చురుకైన పాత్రను పోషించారని, ఆయన చేసిన సేవలను బోధన్ పట్టణంలో మరియు గ్రామాలలో ప్రజలు మరువలేకున్నారని కొనియాడారు. ఆయన చేసిన పోరాటాల స్ఫూర్తితో నేడు దేశంలో జరిగే పార్లమెంటు ఎన్నికల్లో ఫాసిస్టు మతోన్మాద బీ జే పీ కి వ్యతిరేకంగా ఓటు వేయాలని బి. మల్లేష్ పిలుపునిచ్చారు. పార్టీ మండల కార్యదర్శి పడాల శంకర్, ఏఐపీకేఎస్ మండల కార్యదర్శి జి. సీతారాం, డి.పోశెట్టి, నాగయ్య మల్లవ్వ, పార్వతి, లక్ష్మీ, గంగామణి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో 100% ఓటింగ్ జరగడంలో
# యువత కీలక పాత్ర పోషించాలి

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మే 12:**



ఆదివారం జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో నిజామాబాద్ మరియు కామారెడ్డి జిల్లాలోని అన్ని గ్రామాలు పట్టణాలు మరియు నగరాలలో 100% ఓటింగ్ జరగడానికి కృషి చేయాలని జిల్లా యువజన అధికారిని శైలి బెల్లాల్ విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా యువతీ యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ యొక్క ఓటు హక్కును ముందుగానే వినియోగించుకొని ఎన్నికల రోజు మొత్తం తమ తమ గ్రామాలు వీధుల్లో ఉన్న ఓటర్లను అందరినీ ఓటింగ్ లో పాల్గొనేలా చైతన్యం చేయాలని పోలింగ్ స్టేషన్లో వాలంటీర్లుగా పోలింగ్ సిబ్బందికి మరియు ఓటర్లకు సహకరించా లని కోరారు. గ్రామాలలో యువజన సంఘాలు మరియు క్రీడా బృందాలు పెద్ద సంఖ్యలో ఓట్ల పండుగను వైభవంగా జరపటానికి ప్రజాస్వామ్య శక్తిని చాటి చెప్పడానికి పోటీ తత్వంతో 100% ఓటింగ్ జరిగేలాగా ప్రజలందరినీ ప్రోత్సహించాలని కోరారు. ఓటింగ్ జరిగే రోజు సెలవు దినం కాదని మనందరి ఐదేళ్ల భవిష్యత్తును నిర్ణయించే ఒక అపూర్వమైన రోజు అని ప్రతి ఒక్కరు గుర్తెరిగి బాధ్యతాయుతంగా ఓటు వేసి తమ కర్తవ్యాన్ని నిర్వహిం చాలని తద్వారా ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.

## లోక్ సభ ఎన్నికల సందర్భంగా పోలింగ్ బూత్‌ల వద్ద ట్రాఫిక్ దారి మళ్లింపు : పోలీస్ కమీషనర్ వెల్లడి

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మే 12:**

ఇందుమూలంగా నిజామాబాద్ జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా తేది:13-5-2024 నాడు లోక్ సభ ఎన్నికల సందర్భంగా ఈ దిగువ తెలియజేసిన పోలీంగ్ బూత్ లకు వచ్చే ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు జాగ్రత్తలో భాగంగా సంబంధిత పోలీంగ్ బూత్ ల వద్ద ట్రాఫిక్ దారి మళ్లించడం జరుగును. ( డైవర్షన్ )

**1) నిజామాబాద్ పట్టణం:**

టౌన్ 1 పోలీస్ స్టేషన్ పరిధిలోగల మాలపల్లి మెయిన్ రోడ్ లో గల ప్రభుత్వ ఉర్దూ మీడియం స్కూల్లో పోలీంగ్ బూత్ ఉన్నందున పోలింగ్ బూత్ కు ముందుగానే ఉన్న ఎడమ మరియు కుడి బై లైన్ల ద్వారా ట్రాఫిక్ దారి మళ్లించడం జరుగును.

టౌన్ 2 పోలీస్ స్టేషన్ పరిధిలో గల గోల్డెన్ జూబ్లీ స్కూల్లో పోలింగ్ బూత్ ఉన్నందున వాహనాదారులు వేరే ఇతర మార్గాల ద్వారా ప్రయాణించగలరు.

టౌన్ 3 పోలీస్ స్టేషన్ పరధిలో సి.ఎస్.ఐ కాలేజి / ఎస్.ఎఫ్.ఎస్ స్కూల్ / జి.జి కాలేజి పరిసర ప్రాంతాలలో పోలింగ్ బూత్ ఉన్నందున వాహనాదారులు వేరే ఇతర మార్గాల ద్వారా ప్రయాణించగలరు.

టౌన్ 4 పోలీస్ స్టేషన్ పరిధిలోని విశ్వశాంతి కాలేజి / ప్రభుత్వ పాఠశాల పూలాంగ్ చౌరస్తా పరిసర ప్రాంతాలలో పోలింగ్ బూత్ ఉన్నందున వాహనాదారులు వేరే ఇతర మార్గాల ద్వారా ప్రయాణించగలరు.

టౌన్ 5 పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ పీలా స్కూల్ ముజాహిద్ నగర్ / క్రీ సెంటు పబ్లిక్ స్కూల్ ఖిల్లా రోడ్డు పరిసర ప్రాంతాలలో పోలింగ్ బూత్ ఉన్నందున వాహనాదారులు వేరే ఇతర మార్గాల ద్వారా ప్రయాణించగలరు.

టౌన్ 6 పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆటోనగర్ లోని ప్రభుత్వ ప్రైమరి స్కూల్ / అర్సాపల్లి లోని ఇందూర్ ఐ.టి.ఐ / అర్సాపల్లి లోని ప్రభుత్వ హై స్కూల్ పరిసర ప్రాంతాలలో పోలింగ్ బూత్ ఉన్నందున వాహనాదారులు వేరే ఇతర మార్గాల ద్వారా ప్రయాణించగలరు.

2) ఆర్మూర్ పట్టణం : ఫతేపూర్ ఎక్స్ రోడ్డు పిప్రి గ్రామం / ఖాశీ హన్మాన్ ఎక్స్ రోడ్డు / అశోక్ నగర్ ఎక్స్ రోడ్డు నుండి దోబీ గాడ్ వరకు మరియు జిరాయత్ నగర్ ఎక్స్ రోడ్డు ఆర్మూర్ పరిసర ప్రాంతాల లో పోలింగ్ బూత్ ఉన్నందున వాహనాదారులు వేరే ఇతర మార్గాల ద్వారా ప్రయాణించగలరు.

3) బోధన్ పట్టణం: ప్రభుత్వ జూనియర్ కాలేజి / రెంజల్ బేస్ లోని నిజామీయ స్కూల్/ రాఖాసి పేట్ / మధుమలాంచ స్కూల్ పరిసర ప్రాంతాలలో పోలింగ్ బూత్ ఉన్నందున వాహనాదారులు వేరే ఇతర మార్గాల ద్వారా ప్రయాణించగలరు.

# ప్రతి ఓటరు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**పాత్రికేయుల సమావేశంలో రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

**సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలు : సీ.పీ కల్మేశ్వర్**

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మే 12:** పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి ఈ నెల 13 న జరుగనున్న పోలింగ్ లో ప్రతి ఓటరు పాలుపంచుకుని స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పిలుపునిచ్చారు. పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని వెల్లడించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ తో కలిసి కలెక్టర్ పోలింగ్, కౌంటింగ్ కోసం చేపట్టిన ఏర్పాట్ల గురించి వివరాలను వెల్లడించారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఓటరు కార్డు లేకపోయినా, ఎన్నికల సంఘం నిర్దేశించిన ఇతర 12 రకాల గుర్తింపు కార్డులో ఏదైనా ఒకదానిని వెంట తెచ్చుకుని ఓటు వేయవచ్చని సూచించారు. ఈ నెల 13 వ తేదీన ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందని, వాస్తవానికి ప్రతీసారి సాయంత్రం 5 .00 గంటల వరకే పోలింగ్ గడువు ముగిసేదని, ఈసారి దానిని మరో గంట పాటు పొడిగించడం జరిగిందన్నారు. నిర్ణీత సమయం లోపు పోలింగ్ కేంద్రం వద్దకు వచ్చిన వారికి సైతం ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పిస్తారని తెలిపారు. ప్రతి ఓటరు తప్పనిసరిగా ఓటు వేయాలని, ప్రజాస్వామ్య ప్రాధాన్యతను చాటిచెప్పాలని సూచించారు. జిల్లాలో పోలింగ్ శాతం పెంపొందించేందుకు ఇప్పటికే అన్ని నియోజకవర్గాల పరిధిలో ప్రచార, అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేకించి ఇదివరకటి ఎన్నికల్లో తక్కువ పోలింగ్ నమోదైన నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించడం జరిగిందన్నారు. ఓటర్లకు 98.47 శాతం మేరకు ఓటరు సమాచార స్లిప్పులను బీ.ఎల్.ఓల నేతృత్వంలో సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ పంపిణీ చేశారని చెప్పారు. ప్రలోభాలకు ఆస్కారం లేకుండా పోలింగ్ కు 72 గంటల ముందు నుండి నిఘాను ముమ్మరం చేయించామని, నిఘా బృందాల సంఖ్యను రెట్టింపు చేసి విస్తృత తనిఖీలు కొనసాగిస్తున్నామని తెలిపారు. నిశ్శబ్ద వ్యవధి (సైలెన్స్ పీరియడ్) గా పరిగణించబడే పోలింగ్ కు 48 గంటల ముందు ప్రచార కార్యక్రమాలు నిషేధమని, రాజకీయ ప్రకటనలు ప్రచురించదల్చిన వారు కూడా ముందస్తుగా ఎం.సీ.ఎం.సీ ద్వారా తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని




సూచించారు. పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలో మొత్తం 1808 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు నీడ అందించేలా టెంట్లు, టాయిలెట్, ర్యాంపు, వీల్ చైర్, తాగు నీరు, ఫ్యాన్, అవకాశం ఉన్న చోట కూలర్ వంటి వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ద్వారా, సీ.సీ కెమెరాల నిఘా నీడలో పోలింగ్ జరిపేలా ఏర్పాట్లు చేశామన్నారు. అంతేకాకుండా, 302 మంది సూక్ష్మ పరిశీలకులు క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో సేవలందిస్తారని తెలిపారు. కాగా, నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గంలో మొత్తం 1704867 మంది ఓటర్లు ఉన్నారని వివరించారు. గత అసెంబ్లీ ఎన్నికల తరహాలోనే ఈసారి కూడా ఎలక్షన్ కమిషన్ 85 సంవత్సరాలు పైబడిన సీనియర్ సిటిజన్లు, దివ్యంగ ఓటర్లకు ఇంటి నుండే ఓటు వేసేందుకు వీలుగా వెసులుబాటు కల్పించిందని, ఈ మేరకు జిల్లాలో 1772 మంది తమతమ ఇంటి వద్ద నుండే ఓటు హక్కు వినియోగించుకున్నారని అన్నారు. మరో 28 మంది హోమ్ ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ, ఓటింగ్ ప్రక్రియకు ముందే వివిధ కారణాలతో మృతి చెందారని తెలిపారు. 126 లైసెన్సు కలిగిన తుపాకులు ఉండగా, వాటిలో 91 తుపాకులను డిపాజిట్ చేశారని, మిగితావి బ్యాంకుల భద్రతా సిబ్బందికి మినహాయింపు ఇవ్వడం జరిగిందన్నారు. కాగా, పోలింగ్ ను పురస్కరించుకుని ప్రతి ఒక్కరూ ఎన్నికల సంఘం నిబంధనలను పాటించాలని, శనివారం సాయంత్రం 6 గంటల అనంతరం బహిరంగ ప్రచారం నిషేధమని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బంది, ఓటర్లు మినహా ఇతరులెవరూ లోనికి వెళ్లకూడదని, అభ్యర్థులు, ఏజెంట్లు కూడా నిబంధనలను పాటించాలని, సెల్ ఫోన్లు లోనికి అనుమతించబడవని సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. విలేకరుల సమావేశంలో ట్రైనీ ఐ.పీ.ఎస్ చైతన్య రెడ్డి పాల్గొన్నారు.

# అబ్జర్వర్ సమక్షంలో పోలింగ్ సిబ్బంది థర్డ్ ర్యాండమైజేషన్



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మే 12:**

పార్లమెంటు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది మూడవ విడత ర్యాండమైజెషన్ ప్రక్రియను ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్ సమక్షంలో శనివారం పూర్తి చేశారు. నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నేతృత్వంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఎన్.ఐ.సి హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ థర్డ్ ర్యాండమైజెషన్ ప్రక్రియ నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, జగిత్యాల కలెక్టర్ యాస్మీన్ బాషా లు కూడా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ ప్రక్రియలో పాల్గొన్నారు. సాధారణ పరిశీలకులు ర్యాండమైజెషన్ ను నిశితంగా పరిశీలించారు. పార్లమెంటు సెగ్మెంటు లోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో గల పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులను, ఓ.పీ.ఓలతో కూడిన బృందాలను ర్యాండమైజెషన్ ద్వారా కేటాయించారు. వీరికి ఇప్పటికే పలు విడతలుగా ఎంపిక చేసిన వివిధ కేంద్రాలలో మాస్టర్ ట్రైనర్స్ చే పోలింగ్ నిర్వహణపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అబ్జర్వర్ దృష్టికి తెచ్చారు. 20 శాతం రిజర్వు సిబ్బంది సైతం అందుబాటులో ఉంటారని అన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ప్రతి నియోజకవర్గం పరిధిలో పోలింగ్ నిర్వహణ కోసం ప్రత్యేకంగా ఐదు పోలింగ్ కేంద్రాల చొప్పున మహిళా బృందాలను, ఒక దివ్యాంగుల బృందం, ఒక యువతతో కూడిన పోలింగ్ బృందాలను, ఐదు మోడల్ పోలింగ్ కేంద్రాలను ఎంపిక చేయడం జరిగిందని వివరించారు. ఈ సందర్భంగా మైక్రో అబ్జర్వర్ల ర్యాండమైజెషన్ ప్రక్రియను కూడా పూర్తి చేశారు. అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్,, ఎన్ ఐ సి అధికారి రవికుమార్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు